www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -236 శనివారం 29 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# జిల్లాల పర్యటన

## పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్



**రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు**

**డిసెంబర్ 1 నుంచి ఒక్కో జిల్లాలో ఒక్కోరోజు పర్యటించనున్న ముఖ్యమంత్రి**

**డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ముఖ్యమంత్రి పర్యటన**

**మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, నర్సంపేట, దేవరకొండలలో పర్యటన**

హైదరాబాద్,,**నవంబర్ 28ప్రజావినికిడి ,**
తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఆయన ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ఆయన పర్యటన కొనసాగనుంది.
డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, డిసెంబర్ 2న ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, డిసెంబర్ 4న ఆదిలాబాద్, డిసెంబర్ 5న నర్సంపేట, డిసెంబర్ 6న నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతాల్లో ఆయన పర్యటన సాగుతుంది.
తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. మూడు దఫాలుగా ఎన్నికలు జరగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు.
మొదటి దశ నామినేషన్లు నవంబర్ 27న ప్రారంభం కాగా పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన జరగనుంది. రెండవ దశ నామినేషన్లు నవంబర్ 30న, మూడవ దశ నామినేషన్లు డిసెంబర్ 3న ప్రారంభం కానుండగా, రెండో దశ పోలింగ్ డిసెంబర్ 14న, మూడో దశ పోలింగ్ 17న జరగనుంది.

# కేంద్ర సహకారంతో అన్ స్టాపబుల్

## రాజధాని లో బ్యాంకులన్నీ ఒకేచోటకు



**రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష**

**అమరావతిలో పలు బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన**

అమరావతి,,**నవంబర్ 28ప్రజావినికిడి ,**
రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతాది 2లో...

# కాళేశ్వరం పూర్తికాకనే కామారెడ్డికి సాగునీటి కష్టాలు

**బీఆర్ఎస్ హయాంలోనే నిధులు కేటాయించలేదు**

**-సీఎంకు కొడంగల్‌పై ఉన్న ప్రేమ కామారెడ్డిపై లేదు తూతూ మంత్రంగానే వరద నష్టపరిహారం**

**: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**42శాతం బీసీ రిజర్వేషన్లు అమలుచేయాలని కామారెడ్డిలో రైల్‌రోకో**



# ఉడుపి సుపరిపాలనకు కర్మభూమి

**ఉడుపిలో ప్రధాని మోదీ**

**: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం**

**కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ**

**ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు**

**లక్ష కంఠ భగవద్గీత పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు**

**ఉడుపి బీజేపీ సుపరిపాలనకు కర్మభూమి అని వ్యాఖ్య**



2లో.



2లో.

# భారత్‌కు పుతిన్ పర్యటన తేదీలు ఖరారు

**డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్**

**వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు**

**ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు**

**పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందు**

# ఏపీ ఉద్యోగుల ఈహెచ్ఎస్ కష్టాలకు చెక్..

**ఏడుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు**

**8 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశం**

**ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం**



అమరావతి,,**నవంబర్ 28ప్రజావినికిడి ,**
ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పథకం అమలులో ఉన్న దీర్ఘకాలిక లోపాలను సరిదిద్దేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. మిగతా 2లో...

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

**జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం**

**ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ**



రాయపూర్,,**నవంబర్ 28ప్రజావినికిడి ,**మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. మిగతా 2లో...

# పురుగలన్నం లేకుండా కాపాడండి

**యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..**

**ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్**



హైదరాబాద్,,**నవంబర్ 28ప్రజావినికిడి ,** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. మిగతాది 2లో...

# హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి

**: కిషన్ రెడ్డి**



హైదరాబాద్,,**నవంబర్ 28ప్రజావినికిడి ,**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుతున్నాయని, వచ్చే ఫిబ్రవరిలోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

# పంచాయితీ ఎన్నికలను అడ్డుకోలేము

**స్థానిక ఎన్నికల జీవో 46పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ..**

**ఎన్నికల నిర్వహణకు తొలగిన అడ్డంకులు**

**ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం**

**ఆరు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

హైదరాబాద్,,**నవంబర్ 28ప్రజావినికిడి ,**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.46పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రస్తుత దశలో ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. మిగతా 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఉడుపి సుపరిపాలనకు కర్మభూమి

## ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం





ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, 'లక్ష కంఠ భగవద్గీత పఠనం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు నగరంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు ఆయనపై పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ మఠానికి చేరుకున్న మోదీకి, జగద్గురు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాల పౌరులతో కలిసి లక్ష మంది ఏకకాలంలో భగవద్గీతను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని కూడా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఉడుపి తనకు చాలా ప్రత్యేకమైన ప్రదేశమని అన్నారు. జనసంఘ్, భారతీయ జనతా పార్టీల సుపరిపాలన నమూనాకు ఉడుపి ఒక కర్మభూమి అని అభివర్ణించారు. 1968లోనే ఇక్కడి ప్రజలు జనసంఘ్ తరఫున వీఎస్ ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకొని సుపరిపాలనకు పునాది వేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. పర్యటనలో భాగంగా, కార్యక్రమానికి హాజరైన చిన్నారులు గీసిన చిత్రాలను వారి దగ్గర నుంచి సేకరించాలని ప్రధాని తన భద్రతా సిబ్బందిని కోరడం ప్రత్యేకంగా నిలిచింది.

# ఏపీ ఉద్యోగుల ఈహెచ్ఎస్ కష్టాలకు చెక్..

(మొదటి పేజి తరువాయి)

ఈ కమిటీ 8 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వంలోని ఈ కమిటీలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యయ విభాగం కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈవోతో పాటు ఇద్దరు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు చోటు కల్పించారు. గత నెలలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈహెచ్ఎస్ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు తాజాగా కమిటీ ఏర్పాటైంది.ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడంపై ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్, ఏపీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి డీవీ రమణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిటీ నిర్దేశిత గడువులోగా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్య బిల్లుల ఆమోదంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, జిల్లాల్లో మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ. 50 వేల నుంచి లక్షకు పెంచాలని వారు కోరారు. అలాగే, వైద్యసేవల పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పైగా పెంచాలని, పదవీ విరమణ చేసిన సీపీఎస్ ఉద్యోగులకు కూడా ఆరోగ్య కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు. 2013లో ప్రారంభమైన ఈహెచ్ఎస్ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 24 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. అయితే, ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పాత ప్యాకేజీ ధరల కారణంగా నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలు అందించడానికి విముఖత చూపుతున్నాయని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ సమస్యలన్నింటికీ కమిటీ నివేదికతో పరిష్కారం లభిస్తుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికలను అడ్డుకోలేము

(మొదటి పేజి తరువాయి)

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిర్దేశిస్తూ ప్రభుత్వం నవంబర్ 22న జీవో 46ను జారీ చేసింది. అయితే, ఈ జీవో చట్టవిరుద్ధంగా ఉందని, దీని ఆధారంగా ఎన్నికలు నిర్వహించకుండా నిలిపివేయాలని కోరుతూ పలు వెనుకబడిన కుల సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి.విచారణ సందర్భంగా, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక కోర్టులు జోక్యం చేసుకోలేవని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది చేసిన వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. సబ్-కేటగిరీ రిజర్వేషన్లు లేవనే కారణంతో ఎన్నికలను ఆపాలని కోరుతున్నారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారంపై ఆరు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# భారత్‌కు పుతిన్ పర్యటన తేదీలు ఖరారు

### డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్

**,,నవంబర్ 28ప్రజావినికిడి ,**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌కు వస్తున్నారని, ఈ పర్యటన తేదీలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. రష్యా వార్తా సంస్థ క్రెమ్లిన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది.ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని, ఇది ఉభయ దేశాల పురోగతికి ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)

జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# పురుగలన్నం లేకుండా కాపాడండి

(మొదటి పేజి తరువాయి)

సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం పూర్తికాకనే కామారెడ్డికి సాగునీటి కష్టాలు

**: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**42శాతం బీసీ రిజర్వేషన్లు అమలుచేయాలని కామారెడ్డిలో రైల్‌రోకో**

కామారెడ్డి,**నవంబర్ 28ప్రజావినికిడి ,**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీకి నిధులు కేటాయించలేకపోవడం వల్లనే పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, దాంతో కామారెడ్డికి సాగునీరు అందడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి కొడంగల్‌పై ఉన్న ప్రేమ కామారెడ్డిపై లేదని ఆరోపించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే కామారెడ్డితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు సైతం సాగునీరు అందుతుందని, కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళ్లేశ్వరం 22వ ప్యాకేజీకి రూ.1446 కోట్లు ప్రకటించి రూ.450 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు.

దాంతో పనులు చేయలేక ఇప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు అలాగే ఉందన్నారు. కామారెడ్డిలో వినాయక చవితి పండుగ రోజే వర్షాలు పడి అతలాకుతలమైతే ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తే వర్షాలు బందయిన తర్వాత వచ్చి పరామర్శించి తూతూ మంత్రంగా కుటుంబానికి రూ.11,000 నష్టపరిహారంలా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వర్షం వస్తే కామారెడ్డిలో ఇంత అపారనష్టం జరగడానికి కారణమేమిటని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో పెట్టిన హైడ్రా మాదిరే కామారెడ్డిలో పెడితే మరోసారి వర్షం పడినా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదన్నారు. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే ఉండి కేంద్రం నుంచి వరద బాధితులకు ఎలాంటి సహాయాన్ని అందించలేకపోయారన్నారు.

ఇదే ప్రమాదం గుజరాత్‌లో జరిగితే లక్షల్లో నష్టపరి హారం ఇచ్చేవారని విమర్శించారు. కామారెడ్డి నాదని గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలుపై శ్రద్ధ పెట్టడం లేదని అన్నారు. ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చిన సీఎం.. కేంద్ర ప్రభుత్వంతో ఒక్కసారి కూడా బీసీ డిక్లరేషన్‌పై మాట్లాడి వినతిపత్రం ఇచ్చిన దాఖలాల్లేవన్నారు. తాను ఇప్పటివరకు రాష్ట్రంలోని 11 జిల్లాల్లో పర్యటించానని.. ఆదిలాబాద్, జుక్కల్‌లో రోడ్లు రవాణాకు అనుకూలంగా లేవని అన్నారు. వాటిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాయకులపై లేదా అని ప్రశ్నించారు. జుక్కల్ నియోజకవర్గంలో పత్తి పండించే రైతులు కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించి జిన్నింగ్ మిల్లు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

# కేంద్ర సహకారంతో అన్ స్టాపబుల్

(మొదటి పేజి తరువాయి)

చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.




## అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రగతి ఇక అన్‌స్టాపబుల్... ఈ ప్రయాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభించామని, 2028 నాటికి అద్భుతమైన నగరాన్ని నిర్మించి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో శుక్రవారం 15 బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలను పరుగులు పెట్టించే లక్ష్యంతో రూ.1,334 కోట్ల వ్యయంతో 15 ప్రతిష్ఠాత్మక ఆర్థిక సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేయడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, నాబార్డ్ వంటి దిగ్గజ సంస్థల రాకతో అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ శరవేగంగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. ఈ సంస్థల ద్వారా ప్రత్యక్షంగా 6,556 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో, అద్భుతమైన ఆర్కిటెక్చర్‌తో నిర్మించాలని ఆయన కోరారు.అమరావతికి కేవలం ఆర్థిక సంస్థలే కాకుండా ప్రపంచస్థాయి విద్యా, వైజ్ఞానిక సంస్థలు కూడా తరలివస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. విట్, ఎస్ఆర్ఎం వంటి విశ్వవిద్యాలయాలతో పాటు, క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కోసం క్వాంటం వ్యాలీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ ఆధ్వర్యంలో కాస్మోస్ ప్లానెటోరియం కూడా ఏర్పాటు కానుండటం శు భపరిణామమన్నారు.

మరోవైపు, గోదావరి, కృష్ణా నదుల నుంచి సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు అనుసంధానించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు పూర్వోదయ పథకం కింద ఉదారంగా నిధులు కేటాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, కేంద్ర సహకారంతో ఏపీ త్వరలోనే నిలదొక్కుకుని దేశ ప్రగతికి వెన్నెముకగా నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

**ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు**

**సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం**

**ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి**

**బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**



హైదరాబాద్,,**నవంబర్ 28ప్రజావినికిడి ,** తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 29 నవంబర్ 2025

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**:బిఆర్ఎస్ ఎల్పీ విప్.ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ని మర్యాదపూర్వకంగా కలిసి పలు జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని,ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారం లో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని,ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని,మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని,అట్టి భవనానికి తన తండ్రి పేరు అయిన కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,టిడబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్,టి ఎస్ యూ డబ్ల్యు జె నాయకులు గుంటూరు శేఖర్,కసుకుర్తి వెంకట్,టియుడబ్ల్యు జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్,శివాజీ,కుంట అనిల్ కుమార్,ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై సమరం

**: భారత ప్రసాద్**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత నడుం బిగించాలని వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం చైర్మన్ భారత ప్రసాద్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రానున్న నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్,మత్తు పదర్థాలను వాడొద్దని కోరుతూ వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలోనే డ్రగ్స్,మత్తు పదర్థాలపై యువతను చైతన్యపరుస్తూ పోస్టర్ల ద్వారా ప్రచారాన్ని చేపడుతూ వారిలో అవగాహన కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు.పబ్‌లు, క్లబ్‌లు,బార్లు,వైన్స్ షాపుల యజమానులు సైతం ఈ పోరాటానికి సహకరించాలని ఆయన కోరారు. నో డ్రగ్స్,నో ఆల్కాహాల్,నో డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో త్వరలోనే పోస్టర్లను రూపొందిస్తున్నామని తెలిపారు.యువతకు అవగాహన కల్పించే విషయంలో సంబంధిత ప్రభుత్వ అధికారులను కలిసి వారి ద్వారా కూడా చైతన్యం కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాము చేపట్టనున్న ఈ సమరానికి ప్రతిఒక్కరూ సహకరించాలని భారత ప్రసాద్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు

**మాజీ సర్పంచులు యాటకారి సిద్దేశ్వర్, దండు ఇస్తారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు..**



**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):** నవంబర్ 28,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచులు యాటకారి సిద్దేశ్వర్, దండుఇస్తారి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాటకారి వెంకటేష్ ముదిరాజ్ తన మిత్రులు వై.సుధాకర్, వై.నరసింహ,కే. నరసింహ,వై శేఖర్,టీ ప్రవీణ్ వై అక్షయ్ పలువురు బి ఆర్ ఎస్ నాయకుల తో కలిసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా దండు ఇస్తారి,యటకరి సిద్దేశ్వర్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ లబ్ధిదారులు 129 డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ వాసులు రాధికా ఏర్పాటు చేసుకున్న తెలంగాణ రుచులు కాంటీన్ ప్రారంభించిన ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభమించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.
అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు తమ సొంత వ్యాపారాలను ప్రారంభించి,ఆర్థికంగా స్వతంత్రంగా మారేలా ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య లక్ష్యం, మహిళల సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం,స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఒకటి అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ,మేడ్చల్ మల్కాజ్గిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె వినోద్,మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి,సిద్దనోల సంజీవ రెడ్డి,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,సంపంగి వెంకటేష్,అరుణ తదితరులు పాల్గొన్నారు

# జీరో ప్రాసెసింగ్ ఫీజు ప్రీపేమెంట్ ఛార్జీలు లేకుండా రుణాలు

**-కార్పొరేట్ క్రెడిట్ జనరల్ మేనేజర్ ఏ.డి.శ్రీనివాస్**



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** అత్యంత పోటీ పడే వడ్డీ రేట్లతో జీరో ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ ఛార్జీలు లేకుండా రుణాలను అందిస్తున్నట్లు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజియన్, కార్పొరేట్ క్రెడిట్ జనరల్ మేనేజర్ ఏ.డి. శ్రీనివాస్ తెలిపారు. ఆటోమోటివ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ వంటి వాహన డీలర్లు,అలాగే అండ్‌రోమెడా,స్టార్ గ్రూప్‌ల వంటి డిఎస్ఏ ను ఉద్దేశించి ప్రసంగించారు.అలాగే హరి హర బిల్డర్స్, సన్‌రైజ్ బిల్డర్స్ వంటి ప్రముఖ నిర్మాతలతో వ్యక్తిగతంగా వన్-ఆన్-వన్ మీటింగ్‌లు నిర్వహించారు.కొత్త కస్టమర్లతో కూడా వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించారు.రిటైల్ ప్రోడక్ట్‌లపై సమగ్రంగా వివరిస్తూ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు.కార్యక్రమంలో భాగంగా కస్టమర్లకు చెక్కులు,సంశన్ లెటర్లు అందజేశారు. రుణ ప్రాసెసింగ్‌లో పూర్తిగా పారదర్శకత పాటిస్తూ,టిఏటీ ని కచ్చితంగా అనుసరిస్తామని కస్టమర్లకు హామీ ఇచ్చారు.హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్‌లో ఎన్ఆర్ఐ హెల్ప్ డెస్క్ ను శ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నారెడ్కో డైరెక్టర్ సాసన్ సిద్ధార్థ, హైదరాబాద్ జోన్ ఏంవిఎస్ ప్రసాద్, రీజినల్ హెడ్ డీజీఎం బరన్వాల్ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి బాచుపల్లి మాజీ కార్పొరేటర్ ఆగం పాండు స్వామి అదేవిధంగా గాజులరామారం పరిధిలో పిట్ల మల్లేష్ కుమారుని అయ్యప్ప స్వామి పడిపూజలు పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి అయ్యప్ప స్వామి భక్తులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ





**ప్రజావినికిడి,(నాగోల్):నవంబర్ 28,**
నాగోల్ అనంతుల ధర్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో తోట శ్రీనివాస్ యాదవ్ నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. తోట ప్రసాద్ యాదవ్ గురు స్వామి,పొల్లం విజయేందర్ యాదవ్ గురు స్వామి మొదలైన గురుస్వాముల ఆధ్వర్యంలో భారీ అయ్యప్ప విగ్రహాల ఏర్పాటుచేసి చక్కటి అలంకరణలతో అయ్యప్ప కు అభిషేకాలు కీర్తనలు చేశారు.దాదాపుగా రెండు వేలకు పైగా అయ్యప్పలు పాల్గొని అయ్యప్ప మహా పడిపూజను ఘనవిజయం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త,వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్వర్యంలో.,

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్**

**భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు -భక్త సంద్రంలో ముంచిన భజన గీతాలహరి**





**ప్రజావినికిడి,(పటాన్చెరు):**

స్వామియే శరణమయ్యప్ప..హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా..దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు.శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర,శ్రీ సుబ్రమణ్యస్వామి,శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది.
అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు..

# హెచ్.ఏ.ల్ లో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు..

## మహాత్మాజ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి హెచ్.ఏ.ల్ డీజీమ్ హెచ్.ఆర్. సూర్యకుమార్ రౌత్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
హెచ్.ఏ.ల్ ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ హెచ్.ఏ.ల్ పరిశ్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్.ఏ.ల్ డీజీమ్ హెచ్.ఆర్. సూర్యకుమార్ రౌత్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంఆయనమాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన ను ఆదర్శనంగా తీసుకుని యువత సమాజానికి బడుగు బలహీన వర్గాల కు సేవ చేయాలని పిలుపు నిచ్చారు.పూలే విద్య యొక్క ప్రాముఖ్యత ను తెలుసుకొని తన భార్య అయిన సావిత్రి భాయ్ పూలే కు విద్య ను నేర్పించి ఆమె ద్వారా పాఠశాలలను ఏర్పాటు చేసి ఎంతో మంది మహిళాలకు విద్యను అందించిన గొప్ప దంపతులుగా చరిత్రలో నిలిచిపోయారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు, హెచ్ ఆర్ చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్,ఓబీసీ సీనియర్ లీడర్ అడ్వైసర్ రాంచంద్రయ్య, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కన్వీనర్ కె.వేంకటాద్రి, అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్కనాగరాజు,చంద్రరావు నాయక్, ఏస్సీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు ఎస్.టి. అసోసియేషన్ అధ్యక్షులు చూడమన్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్,సుబ్బయ్య, జీవన్, యశ్వంత్, జయశ్రీ,శాంతి, పల్లవి,భాగ్య, తిమ్మయ్య, భాస్కరరావు,తమ్మడి మహేందర్, క్రాంతికుమార్, చలం,జోగారావు, నాగేశ్వరరావు, లక్ష్మణ్,ఉప్పలయ్య, విజయ్,సురేష్, ఆంజనేయులు, మహేందర్, కిషన్నాయక్, బాబీ,కృష్ణబాబు, నాగార్జున, ప్రవీణ్,వెంకటపతి, అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు,వివిధ అసోసియేషన్స్ నాయకులు వారి కార్యవర్గ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టిఎన్జీవోస్ కార్యాలయంలో జ్యోతిబాపూలే వర్ధంతి




**ప్రజావినికిడి, (నాంపల్లి):** భారతదేశ చరిత్రలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి,మహిళా విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు, సంస్కర్త మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే వర్ధంతి సందర్భంగా, తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవో), హైదరాబాద్ జిల్లా యూనియన్ ప్రాంగణంలో ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కార్యదర్శి కూరాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డా. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్),ప్రధాన కార్యదర్శి, టీఎన్జీఓ సెంట్రల్ యూనియన్: డా.హుస్సేని మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే కుల వ్యవస్థ నిర్మూలన, అంటరానితనం రద్దు కోసం చేసిన కృషి అనిర్వచనీయం. మహిళల విద్యకు, అణగారిన వర్గాల ప్రజల విద్యాభివృద్ధికి ఆయన దంపతులు చేసిన సేవలు భారతీయ సమాజానికి మార్గదర్శకాలన్నారు.

టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, "పూలే ఆశయాల స్ఫూర్తితోనే, సమాజంలో సమానత్వం, సమన్యాయం సాధించగలం.మహిళా ఉద్యోగుల పట్ల వివక్ష లేకుండా,వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నది పూలే సిద్ధాంతాల సారాంశం అని పేర్కొన్నారు.

కూరాడి శ్రీనివాస్, కార్యదర్శి,టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా: శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించి, వెనుకబడిన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించడంలో పూలే పాత్ర అద్వితీయమైనది. యూనియన్గా మనం కూడా ఉద్యోగులందరికీ సమానత్వం,న్యాయం అందించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కె.ఆర్.రాజ్ కుమార్ (జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్),శంకర్, రాజు,ప్రశాంత్ సుదర్శన్ గౌడ్, మహమ్మద్ వాహీద్ (ఏ.పి.ఆర్.ఓ. ప్రతినిధి),మహమ్మద్ ముస్తఫా,ఉస్మానీ అలీ ఉస్మానీ,రామకృష్ణ వివిధ శాఖల యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

### యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం:మంత్రి పొంగులేటి

### మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

### సీతక్క,కొండా సురేఖ,ఎంపీ బలరాం నాయక్



**ప్రజావినికిడి,(మేడారం):**ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి,రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టామని వీటిని నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ప్రకటించారు.మేడారం జాతర నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీతక్క,ఎంపీ బలరాం నాయక్ తదితరులతో కలిసి వివిధ నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ,పగిడిద్దరాజు,గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

రోడ్ల నిర్మాణ పనులు,డివైడర్లు, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి కావడానికి 24 గంటలు నిరంతరం పనిచేయాలన్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3వేల నుంచి 10వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రయాణంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా మేడారానికి వచ్చే ప్రధాన రహదారిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కోట్లాది మంది భక్తివిశ్వాసాలతో ముడిపడిఉన్న ఈ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేస్తామన్నారు.

కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం..గద్దెల దర్శనం,బంగారం (బెల్లం)సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ప్రధానంగా గుడి ప్రాంగణంలో చేస్తున్న అభివృద్ధి పనులను,జంపన్న వాగు,స్తూపం నుండి బస్టాండ్ వరకు జరిగే రోడ్ల విస్తరణను పరిశీలించారు. జంపన్న వాగు అభివృద్ధి,సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతి నిర్మాణం,ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు,ఆదివాసీ పెద్దల సూచనలతో చేపడుతున్నామని చెప్పారురెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోందని భక్తుల రద్దీకి అనుగుణంగా



ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజు,ఆర్ %డ%బి ఈ ఎన్ సీ మోహన్ నాయిక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్, మండల మాజీ అద్యక్షులు జాలపు అనంత రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పూలే



**ప్రజా వినికిడి,(అంబర్ పేట్):** దేశంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక విద్యావేత్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అంబర్పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాజశేఖర్ గంగపుత్ర అన్నారు.మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా అంబర్పేట్ అలీ కేఫ్ చౌరస్తా వద్ద గల విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు.ఈ సందర్భంగా అంబర్పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్,తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకులు రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ, స్వాతంత్ర్యం రాక ముందు నుండి కూడా బడుగు బలహీన వర్గాలకు రాజకీయపరంగా విద్యాపరంగా చైతన్యం చేస్తూ వారిని ఉన్నత స్థితికి తీసుకు వెళ్లేందుకు మహనీయుడని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారంలో 50 శాతం హక్కులు కల్పిస్తానని వాగ్దానం చేసి తెలంగాణలో బీసీలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బడుగు బలహీన వర్గాలు మేమెంతో మాకంత వాట కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోయిన రమణ మాదిగ, ఈశ్వర్,పవన్, లక్ష్మణ్,అరుణ్ తదితర పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సన్మానించిన స్థానిక ఎన్.ఆర్.ఐ ఇఫ్తేకార్ హైమద్ షరీఫ్..

### మంత్రి అజారుద్దీన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్..



**ప్రజావినికిడి, (శంషాబాద్):**నవంబర్ 28,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజకీయాల్లో ఎంతో ఎత్తుకు ఎదిగిపోయాడని ఫస్ట్ డ్యూయెల్ సిటిజన్ అవార్డు గ్రహీత,స్థానిక ఇఫ్తేకార్ హైమద్ షరీఫ్ అన్నారు.మున్సిపల్ కేంద్రం శంషాబాద్ లోని ఇరం గార్డెన్ లోని తన ఇంట్లో ఇఫ్తేకార్ హైమద్ షరీఫ్ తన చిరకాల మిత్రుడైన మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రి అజారుద్దీన్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ తో పాటు రాజ్యసభ మాజీ సభ్యుడు వీ.హనుమంతారావులను శుక్రవారం సాయంత్రం పూలమాలు, శాలువాలతో ఘనంగా సన్మాణించారు. రాజకీయాల్లో మహేష్ కుమార్ ఎంతో బిజీ అయ్యాడని కొంత ఆలస్యంగానైన శుక్రవారం రోజు ఆయనను తన మిత్రుడు మంత్రి అజారుద్దీన్ ను, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతురావు, స్థానిక ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ లను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం సన్మాన గ్రహీత మహేష్ గౌడ్ మాట్లాడుతూ, భారతదేశం కులమతాలన్ని కలసిన లౌకికదేశం అని ఇక్కడ మతపరమైన విభేదాలు ఉండవు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90శాతం కంటే ఎక్కువ స్థానాల్లో గెలుపొందుతుందని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేందర్ రెడ్డి,దూడల వెంకటేష్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అక్షరం విలువ చాటిన అరుణ కాంతి పూలే..

### బిసి జనసేన ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

### ఘన నివాళులు అర్పించిన నాయకులు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**అక్షర కాంతిని నిరుపేదలకు చేరువచేసి దాని విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అని బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప అన్నారు.బీసీ జనసేన ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే దంపతుల కారణంగానే అణగారిన వర్గాలు అక్షరాల వైపు కదిలారని,ప్రభుత్వం కూడా ఈ చైతన్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను స్థాపించిందని పేర్కొన్నారు.ఆయన బీసీలకు ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ జనసేన అధ్యక్షులు జక్కుల జలజ,స్రవంతి రాజ్,అరుణ గౌడ్, రాములు,జూపల్లి చంద్రశేఖర్, చందూలాల్ జమాల్పూర్,తంగేడి పల్లి శంకర్ భాగ్యలక్ష్మి, గడ్డమీది రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లింగారెడ్డి గూడా గ్రామ
# సర్పంచ్ బరిలో "జర్నలిస్ట్ విష్ణు"

**లింగారెడ్డి గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గంలోనే ఒక ప్రత్యేకత స్థానాన్ని పొందిన ఫరుక్ నగర్ మండలం లింగారెడ్డి గూడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓ యువ జర్నలిస్టు రాజకీయాల్లో ఎంటరయ్యారు.గ్రామ యువత సహకారంతో సర్పంచ్గా పోటీ చేసేందుకు బరిలో దిగారు.షాద్ నగర్ లో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుగా కొనసాగుతున్న బుచ్చోళ్ళ విష్ణు నేడు దూసకల్ క్లస్టర్ లో లింగారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈ ప్రాంతం నుండి ఒక జర్నలిస్టుగా ఉన్న వ్యక్తి పోటీ చేస్తుండడం విశేషం. గ్రామంలో యువత మిగతా వర్గాలు ఎంతో మద్దతు ఇస్తున్నాయని పార్టీలకు అతీతంగా తాను నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.లింగారెడ్డి గూడ గ్రామంలో ఇద్దరు బడా నాయకులు ఉన్నారు.ఒకరు మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, మరొకరు మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్యలు ఉన్నారు.ఈ గ్రామం ఇద్దరు మాజీ ఎమ్మెల్యే లను నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన సందర్భాలు ఉన్నాయి. ఇక్కడ ఏం జరిగినా రాజకీయంగా మంచి ఆసక్తి కలుగుతుంది.మొట్ట మొదటిసారి యువకుడు అందులో జర్నలిస్టుగా ఉండి పోటీకి ఆసక్తి చూపడం ఇప్పుడు గ్రామంలో చర్చించుకుంటున్నారు. తనకు మద్దతు ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని విష్ణు పేర్కొంటున్నారు. రాజకీయాల్లో యువతకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత నాయకులు పై ఉందని తనకు మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శం..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్- షాద్ నగర్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
భారతదేశ స్వాతంత్రనికి మునుపే సామాజిక సమస్యలపై తిరుగుబాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని వారినీ స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకు వారి అడుగుజాడల్లో నడవాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి షాద్ నగర్ టిజేఏసీ ఆధ్వర్యంలో కలిసి అనేక మంది నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడారు.భారత రాజ్యాంగం 1952లో వచ్చిందని, అంతకుముందే నాగరికత లేని రోజుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితమంతా బడుగు బలహీనవర్గాల ప్రజలకు అంకితం చేశారన్నారు.ఆ రోజుల్లో అణగారిన వర్గాల ప్రజలకు విద్య నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు.ఆనాడు స్త్రీలకు స్వేచ్ఛ ఉండేది కాదని, తరతరాలుగా అణచివేతకు గురయ్యారన్నారు. చదువు ద్వారానే అభివృద్ధి చెందాలనే మహోన్నత ఆశయంతో స్త్రీలు కూడా చదువుకుంటేనే పురుషులతో సమానంగా ఎదగగలరని ఆ రోజుల్లో తన సతీమణి సావిత్రిబాయి పూలే ద్వారా బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటుచేసిన ఘనత పూలేదన్నారు.ఆ రోజుల్లో మహిళలు యుక్త వయసులో భర్త చనిపోతే వారు గుండు చేసుకుని జీవితకాలమంతా వంటింట్లోనే మగ్గిపోవలసిన పనిలేదని వితంతు వివాహాలను ప్రోత్సహించి వారిలో కొత్త ఆశలు చిగురించేలా చేశారన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల కన్నా ముందే సంఘ సంస్కరణలకు ఆధ్యులు పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి,టిజెఏసీ నేతలు జనార్ధన్,కరుణాకర్

టీజేఏసీ నేతలు జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు.ఆనాడు కులవివక్ష, అంటరానితనం వంటి చాలా దారుణమైన పరిస్థితులు ఉండేవన్నారు.సమాజంలో అందరూ సమానంగా ఉండాలని ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించినప్పుడు అందరూ సమాజంలో ఎదగడానికి ఆస్కారం ఉంటుందని తొలినాళ్లలోనే గ్రహించిన గొప్ప వ్యక్తి అన్నారు.ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అగ్రవర్ణాల వారికి చదువుకోవాలని ప్రోత్సహించినప్పుడు పూలే దానిని ఖండించి అందరికీ సమాన అవకాశాలు రావాలంటే అందరికీ చదువు అవసరమని చాటి చెప్పారన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బాలికల విద్య కోసం ఒక ప్రత్యేక పాఠశాలను నెలకొల్పారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలే ద్వారా చదువు చెప్పించారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం,బాదేపల్లి సిద్ధార్థ,గిరిజన నేత రఘునాయక్, మురళీమోహన్ అప్పి,గ్రంథాలయ వైస్ చైర్మన్ నక్కల బాలరాజ్,నర్సన్ గౌడ్, జేసి సభ్యులు రాము గౌర్ల,అనంత్,అర్జున్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్,టీజేఏసీ నేత శ్రీహరి,మందారం నరసింహులు,రాఘవేందర్, రవీందర్, పిఎస్జీవో వెంకట్ రెడ్డి, టెలిఫోన్ వెంకటయ్య, ముబారక్ అలీఖాన్,బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప, స్రవంతి రాజ్,చందులాల్, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త

**ఇరుముడితో ప్రయాణానికిఎయిర్‌పోర్ట్ అథారిటీ అనుమతి**





న్యూఢిల్లీ,,,**నవంబర్ 28ప్రజావినికిడి** ,అయ్యప్ప స్వామి భక్తులకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శుభవార్త తెలిపింది. శబరిమలకు వెళ్లే మాలధారులు విమానాల్లో 'ఇరుముడి' తో ప్రయాణించొచ్చని తాజాగా వెల్లడించింది. విమానంలో కొబ్బరికాయలను స్వాములు తమ వెంట తీసుకెళ్లొచ్చని చెప్పింది.అయ్యప్ప స్వాముల నుంచి వచ్చిన వినతుల మేరకు, వారి సౌకర్యార్థం నిబంధనలను సడలించామని ఏఏఐ పేర్కొంది. ఈ నిబంధన అక్టోబర్ 28 శుక్రవారం నుంచి అమల్లోకి వస్తుందని ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఈ నిబంధనల సడలింపు అనేది వచ్చే ఏడాది జనవరి 20 వరకు అమలులో ఉంటుందని తెలిపింది. అయ్యప్ప స్వాముల ప్రయాణం సాఫీగా, సేఫ్‌గా జరగడానికి కొబ్బరికాయలను క్యాబిన్?లోకి తీసుకెళ్లే ముందు ఎక్స్ రే, ఎక్స్‌ప్లో÷–లోజీవ్ ట్రేస్ డిటెక్షన్ (ఈటీడీ), భౌతిక తనిఖీలు ఉంటాయని పేర్కొంది.

# ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ

**మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు -పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి**



న్యూఢిల్లీ, ,**నవంబర్ 28ప్రజావినికిడి** ,:దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది.ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకుండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు- సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. నవంబర్ 30న ఆల్ పార్టీ మీటింగ్ జరగనుంది.

-----

# రాష్ట్రాల అధికారాలను హరించేలా విత్తన బిల్లు

**%నాసిరకం విత్తనాల నియంత్రణ, సర్టిఫికేషన్‌పై హక్కులివ్వాలి**

**రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**పంట నష్ట పరిహారంపై బిల్లులో స్పష్టత లేదు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



రాజేంద్రనగర్,,**నవంబర్ 28ప్రజావినికిడి** ,
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ముసాయిదా విత్తన బిల్లు-2025 రాష్ట్రాల అధికారాలను హరించేలా ఉందనీ, కీలక అధికారాలన్నీ కేంద్రానికి కట్టబెట్టడం ఆందోళనకరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో పాటు శాసనసభలోనూ చర్చిస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో చర్చ జరిగేలా చూస్తామని చెప్పారు. కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు 2025పై శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. అందులో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. విత్తనాల రిజిస్ట్రేషన్ నుంచి లైసెన్సింగ్ వరకు, మార్కెట్ నియంత్రణ నుంచి నాణ్యత పర్యవేక్షణ వరకు అన్నిటినీ కేంద్రం తన గుప్పిట్లోకి తీసుకోవాలనే ధోరణి రాజ్యాంగ భావనకు వ్యతిరేకమని చెప్పారు. విత్తన సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాల వద్దే ఉండాలని నొక్కి చెప్పారు.
ఏ కంపెనీ ఎంత ధరకు అమ్ముతుందనే దానిపై నియంత్రణ లేదనీ, ధరల నియంత్రణపైనా రాష్ట్రాలకు హక్కులు లేవని ఎత్తిచూపారు. నాణ్యమైన విత్తనాన్ని రైతుకు అందుబాటులోకి తేవటం ఎంత కీలకమో నాసిరకం విత్తనాల వల్ల నష్టం జరిగినప్పుడు రైతులకు సకాలంలో నష్ట పరిహారం ఇప్పించడమూ అంతే కీలకమని చెప్పారు. దేశానికి అవసరమయ్యే విత్తనాల్లో 40 శాతానికిపైగా ఉత్పత్తి తెలంగాణ నుంచి జరుగుతున్నదనీ, విత్తన రైతులకు నష్టం జరిగితే పరిహారమిచ్చే ఏర్పాటు ఉండాలని డిమాండ్ చేశారు. సాంప్రదాయ విత్తనాల రక్షణ కోసం తెలంగాణలో రైతుల కోసం పనిచేసే కొన్ని సంస్థలు సీడ్ బ్యాంకులు పెడుతున్నామనీ, పాతకాలం నాటి విత్తనాలు, మూల విత్తనాలు దాచి పెట్టడం, పాత విత్తనాలను రైతుకు అందుబాటులో ఉంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు.ఆ విత్తనాలన్నింటిని కూడా చట్టం నుంచి మినహాయింపు చేశారే తప్ప ప్రత్యేక ప్రోత్సాహకాలు తేలేదని ఎత్తిచూపారు. విదేశీ ఏజెన్సీలు సర్టిఫై చేసి విత్తనాలను మన దేశంలో అమ్ముకునే వెసులుబాటు కల్పించడం రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. విదేశాల నుంచి దిగుమతి అయ్యే విత్తనాలకు కూడా మన దేశంలో ట్రయల్స్ జరిపి సర్టిఫికేషన్ ఏజెన్సీ సర్టిఫికేట్ చేస్తేనే అమ్ముకునే అవకాశం కల్పించాలని సూచించారు. లేదంటే నాసిరకం విత్తనాల సంఖ్య పెరిగిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. రైతు లకు రక్షణ, రాష్ట్రాల హక్కులు, నష్టపరిహారం విధా నం, విత్తన రైతుల సమస్యలు వంటి కీలక అంశాల్లో అవసరమైన మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగా నికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విత్తన చట్టం ముసాయిదాపై రాష్ట్ర, జిల్లా స్థాయిలో అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు.
డిసెంబర్ మొదటి వారంలో ఈ అంశంపై ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖమంత్రి, అందరి అభిప్రాయాలతో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని ప్రకటించారు. వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య మాట్లాడుతూ..60 ఏండ్ల తర్వాత తీసుకొచ్చిన ఈ చట్టంలో రైతు ప్రయోజనాల కోసం అనివార్యంగా సవరణలు చేయాలన్నారు. నేడు విత్తన సరఫరా సుమారు 90 శాతం ప్రయివేటు పరిశ్రమల చేతుల్లోకి వెళ్లిందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల ప్రయోజనాలు, పరిరక్షణ కోసం చట్టాన్ని సవరించాలని, అందుకోసం రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఈ చట్టానికి ఎనిమిది సవరణలను అయన ప్రతిపాదించారు. 2004లో నాటి కేంద్ర ప్రభుత్వం కూడా ఒక చట్టాన్ని ప్రతిపాదించిందని, కానీ రాష్ట్రాలు, రైతు సంఘాల ఒత్తిడితో దాన్ని అమలు చేయలేదని గుర్తు చేశారు. చట్టం అమలులో ఐకార్ సంస్థలు, రాష్ట్రాల విశ్వ విద్యాలయాలకి పాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు. రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని అన్నారు. రైతులకు నష్టపరిహారం నిబంధనలు స్పష్టంగా ఉండాలని కోరారు.రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించడాన్ని తప్పుబట్టారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ..రైతులకు నాసిరకం విత్తనాలు కట్టబెట్టే కంపెనీలపై శిక్షలు కఠినంగా ఉండేలా చట్టం ఉండాలని సూచించారు. మాజీ మంత్రి వడ్డె శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ఈ చట్టంపై విశ్వ విద్యాలయం సూచించిన సవరణలు బాగున్నాయన్నారు.

# దిత్వా తుఫాన్‌తో ఎపిలో వర్షాలు

**ప్రజలకు అందుబాటులో ఉండాలని హోంమంత్రి ఆదేశం**




అమరావతి,**నవంబర్ 28ప్రజావినికిడి** ,
శ్రీలంకలో మొదలైన దిత్వా తుఫాను ఏపీని తాకే అవకాశం ఉండడంతో ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది. ప్రజలకు మెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని హోంమంత్రి అన్నారు. ఎక్కడా పాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచనలు చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు. నైరుతీ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతానికి ఇది శ్రీలంకకు 80 కిలోమీటర్ల దూరంలో, పుద్దుచ్చేరికి 480 కిలోమీటర్లు, చెన్నైకి 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరుగంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతోంది. ఈనెల 30 నైరుతీ బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుద్దుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెల్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. రేపు మధ్యాహ్నం నుంచి దిత్వా తుఫాను ప్రభావం కోస్తా జిల్లాల్లో, రాయలసీమలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# వార్డు మెంబెర్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

-కేశంపేట చంద్రకాంత్ యాదవ్



**ప్రజావినికిడి, (శంషాబాద్):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ 5 వార్డు మెంబెర్ అభ్యర్థి బరిలో ఉంటున్నట్లు కేశంపేట చంద్రకాంత్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ,వార్డు మెంబర్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని,పేదల కష్టాలు తీర్చడానికి ముందుకు వస్తున్నానని గ్రామస్తులను అభ్యర్థించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని,గ్రామానికి సేవ చేస్తూ రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు.

# ఏపీపీ పరీక్షను వాయిదా వేయండి




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** డిసెంబర్ 14న జరిగే ఏపీపీ(అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసుక్యూటర్) పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది.ఈ మేరకు డిసెంబర్ 14న రాష్ట్రంలోని గ్రామాలలో జరిగే రెండో విడుత ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో హైదరాబాద్ డీజీపీని,ఎన్నికల కమిషనర్‌ను న్యాయవాది కిషన్ రాజ్ చౌహాన్ కలిసి పరీక్షపై వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన డీజీపీ, ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికలను రద్దు చేయడం జరుగదని అన్నారు.ఈ పరీక్ష విషయమై ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకవెళుతామన్నారు.గానీ ఎన్నికలను రద్దు చేయకుండా పరీక్షను వాయిదా వేసి ఎగ్జామ్ తేదీని ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు.వినతి పత్రం సమర్పించిన వారిలో న్యాయవాదులు ఉషాకాంత్,సురేష్ పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న శంషాబాద్ ఏసీపి శ్రీకాంత్ గౌడ్



**ప్రజావినికిడి, (కొత్తూర్):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొత్తూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీల గాను ఎన్నికల అధికారులు 4 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ మండలంలోని మల్లాపూర్ లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా సూచనలు చేశారు.ఎన్నికల నియమాలకు ప్రజల సహకరించాలని,ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సిఐ నరసయ్య,ఎస్సై సత్య శిలా రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుల్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## కూన సంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో

# అయ్యప్ప స్వామి మహాపడి పూజ





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్,బాచుపల్లి శివాలయం గుడి వద్ద ఆగం పాండు,షాపూర్ నగర్,సంజయ్ గాంధీ నగర్ లో కూన సంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కి శ్రీ అయ్యప్ప స్వాములు భగవద్గీత పుస్తకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,మాజీ కౌన్సిలర్ రాము గౌడ్ , చెన్నారెడ్డి,షాకీర్ తో పాటు అయ్యప్ప స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# పదవి విరమణ పొందిన సువర్ణ జగన్

## హాజరైన డిప్యూటీ డిఎంహెచ్ఓ,డాక్టర్ వి విజయలక్ష్మి - ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పిపి యూనిట్ లో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్ సువర్ణ ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ పొందుతున్న సందర్భంలో, శుక్రవారం రోజు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి షాద్ నగర్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ విష్ణువర్ధన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.హెల్త్ సూపర్వైజర్ సువర్ణ 1964 సంవత్సరము నవంబర్ 25వ తేదీన జన్మించి,తమ యొక్క విద్యాభ్యాసము ఫరూక్నగర్ ప్రైమరీ స్కూల్లో ఒకటి నుంచి ఏడవ తరగతికి వరకు చదువుకొని, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు షాద్ నగర్ గర్ల్స్ హైస్కూల్లో విద్యాభ్యాసము పూర్తి చేశారు.తదుపరి ఇంటర్మీడియట్ పాస్ అయిన తర్వాత.18 నెలలు ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ అయిన వెంటనే 1993 ఫిబ్రవరి 25వ తారీఖున కొల్లాపూర్ తాలూకా కోడేరు మండలంలోని ఎత్త%శీ% సబ్ సెంటర్ లో జాయిన్ అయ్యారు. అక్కడ ఆరు సంవత్సరాలు సర్వీస్ చేసి ఫ్యామిలీ ప్లానింగ్ చేయించడంలో బెస్ట్ అవార్డు పొందారు. తదుపరి జానంపేట పి హెచ్ సి లో ఆవంచ సబ్ సెంటర్లో నాలుగు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన తర్వాత షాద్ నగర్ డివిజన్ లో పిహెచ్సి కేశంపేట లో జాయిన్ ఓ.పి డ్యూటీ సేవలు అందించారు. అక్కడ 2016 సంవత్సరం వరకు పనిచేసి,2016లో హెల్త్ సూపర్వైజర్ గా ప్రమోషన్ పొంది షాబాద్ మండలంలోని చందన వెల్లి పి హెచ్ సి కి వెల్లి ఎనిమిది సంవత్సరాలు దిగ్విజయంగా ఆమె సర్వీస్ పూర్తి చేసుకుని,2024 సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన షాద్ నగర్ పి పి యూనిట్ లో హెల్త్ సూపర్వైజర్ జాయిన్ అయి ఆమె సేవలు ఈనాటి వరకు విజయవంతంగా అందిస్తున్నారు.సువర్ణ సర్వీసు ఏఎన్ఎం గా హెల్త్ సూపర్వైజర్ గా వివిధ ప్లేస్లలో పనిచేసి, ప్రజలేక అభినందనలు పొంది 33 సంవత్సరాల సర్వీస్ పొంది శుక్రవారం రోజు పదవి రమణ కార్యక్రమాన్ని జరుపుకున్నారు.ఇదే కార్యక్రమంలో సువర్ణ యొక్క భర్త జగన్ కూడా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దోబీగా అలాగే ఎమ్మెన్నార్ 24 సంవత్సరాలు సర్వీస్ చేసి పదవి విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ,పీపీ యూనిట్ స్టాఫ్ నర్స్ వినీత,పిపి యూనిట్ సీనియర్ అసిస్టెంట్ పద్మ, ఏఎన్ఎం స్వప్న,షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారులు,హెడ్నర్స్,స్టాఫ్ నర్సు పిపి యూనిట్ ఆశాలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ రఘు జన్మదిన వేడుకలు..

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాఘవేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు..

### షాద్ నగర్ దేవి గ్రాండ్ హోటల్లో వేడుకలకు హాజరైన జర్నలిస్టులు..















**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ (రఘు) జన్మదిన వేడుకలు పట్టణంలోని హోటల్ దేవి గ్రాండ్ లో ఘనంగా జరిగాయి. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా కేపి, లక్కాకుల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.స్థానిక మీడియా ప్రతినిధులు పలువురు ఈ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. రాఘవేందర్ గౌడ్ కేక్ కట్ చేసి పూలమాలలతో శాలువాలతో తోటి జర్నలిస్టు ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుల వృత్తిలో ఆనందాలను జర్నలిస్టుల మధ్య పంచుకోవడం ఐక్యతకు ప్రతీక అని భావించాలని పలువురు జర్నలిస్టులు తెలిపారు.మీడియా సమాజ హృదయ స్పందనలుగా పని చేస్తుందని,అలాంటి వృత్తిలో ఉన్నవారు పరస్పర సహకారం, పరిరక్షణ,అభిమానం చూపించుకునే సంస్కృతి పెంపొందించే బాధ్యత మనందరిది అని జర్నలిస్ట్ కేపి పేర్కొన్నారు. జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టుల శ్రమను అర్థం చేసుకొగలరు. మన బలం మన ఐక్యత అని ఖాజాపాషా అన్నారు. మరో సీనియర్ పాత్రికేయుడు లక్కాకుల రమేష్ కుమార్ మాట్లాడుతూ,మీడియా వృత్తి ఎక్కడైతే కష్టాలు ఎక్కువగా ఉంటాయో,అక్కడే సంఘబలం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.పీడనలు, ఒత్తిడులు ఎదురైనా, సత్యం కోసం పనిచేసే విలువను కాపాడుకునే ధైర్యం జర్నలిస్టులకు ఐక్యత నుంచే వస్తుందని ఆయన అన్నారు.యువ జర్నలిస్టులకు మార్గనిర్దేశం చేసే విధంగా,పెద్దలు ముందుండే సంస్కృతి కొనసాగాలని సూచించారు.
రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ,తనపై చూపిన ప్రేమ,గౌరవం తాను ఎప్పటికీ మరవబోనని తెలిపారు.సంఘం అభివృద్ధి కోసం,స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలిసి ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట ఖాజా పాషా (కేపి), జిల్లా నాయకులు లక్కాకుల రమేష్, నర్సింహారెడ్డి, మన్సూర్ అలీ ఖాన్, శ్రీశైలం,ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, జర్నలిస్టులు రాకేష్, శ్రీనివాస్,ఖాజ సోహెల్,ఎస్.బి బాలు,భైరమోని మహేష్,జగన్,విష్ణు, మల్లేష్,రియాజ్, మల్చలం రమేష్, శ్రీనివాస్,శ్రీకాంత్, కృష్ణ,దిర్శినం శంకర్, ఆవుల రమేష్,సికే శేఖర్,బూర్గుల రమేష్, షకీల్,రామ్,ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి కోకో క్రీడోత్సవాలు..

## లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ -క్రీడలు,క్రీడాకారులకు సంపూర్ణ సహకారం



**ప్రజావినికిడి ,(పటాన్చెరు):**
విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా సహకారం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 44వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల%-%బాలికల అంతర్ జిల్లాల చాంపియన్షిప్%-%2025 పోటీలను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కోకో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థి విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, పటాన్చెరు నియోజకవర్గ కేంద్రాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ,క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం అతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు.మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే విధంగా క్రీడాకారుల శిక్షణ అందిస్తోందని తెలిపారు.

# గంభీర్‌కు మూడు నెలలు డెడ్‌లైన్!!

సౌతాఫ్రికాతో టీమ్‌ఇండియా టెస్టు సిరీస్ వైట్ వాష్ అయిన కారణంగా కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. గతేడాది ఇదే క్రమంలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు వైట్ వాష్‌కు గురయ్యింది. ఇప్పుడు మరోసారి అదే పరిస్థితి రావడంతో గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ సమీక్ష నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే ఇదే విషయమై కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉంది. వైట్ బాల్ మ్యాచ్‌ల సమయంలో టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌లను సమీక్షించాలని బీసీసీఐ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం గౌతమ్ గంభీర్ కోచ్ పదవికి ఎలాంటి ఆటంకం లేదని సమాచారం. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ తర్వాత టీమ్‌ఇండియాలో బ్యాటింగ్ బలహీనతలు బయటపడ్డాయి. స్పిన్ పిచ్‌లపై ప్రస్తుత బ్యాటింగ్ లైనప్ ఇబ్బందులు పడినట్లు విమర్శలు వస్తున్నాయి. అదే విధంగా గంభీర్ ఇటీవల చేసిన ప్రకటన పట్ల బీసీసీఐ సంతోషంగా లేనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం అయితే అతని పదవికి ఎలాంటి ఢోకా లేదని తెలుస్తోంది. అయితే, భారత ప్రధాన కోచ్ గంభీర్ వ్యూహాత్మక నిర్ణయాలు %దీజజ×% అధికారులకు అస్సలు నచ్చలేదు. సాయి సుదర్శన్ స్థానంలో కోల్‌కతాలో నంబర్ 3 స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ని నియమించాలని గంభీర్ నిర్ణయం ఇప్పుడు వివాదాస్పదమైంది. సుదర్శన్, కరుణ్ నాయర్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లను స్పష్టమైన కారణం లేకుండా జట్టులో మార్పులు చేసినట్లు తేలింది. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండవ, చివరి టెస్ట్ కోసం గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సర్ఫరాజ్, కరుణ్, రుతురాజ్ గైక్వాడ్‌లను తీసుకోవాలని సూచించారని చెబుతున్నారు. కానీ గౌతమ్ గంభీర్ దేవ్‌దత్



పడిక్కల్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఎడమచేతి వాటం ఉన్న జట్టులో పడిక్కల్‌ను చేర్చడం వల్ల చివరికి జట్టు నిర్వహణ ధ్రువ్ జురెల్‌ను 4వ స్థానంలో ఉంచింది. నితీష్ కుమార్ రెడ్డి ప్లేయింగ్ %శ×%లోకి తిరిగి వచ్చారు. నితీష్ ఆడిన మూడు టెస్ట్‌లలో అతని పాత్ర అస్పష్టంగానే ఉంది. అయితే కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యం మాత్రం రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ఫలితంపై ఆధారపడి ఉంటుందని మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. కోచ్ గంభీర్ సహా చీఫ్ సెలెక్టర్ అగార్కర్ నుండి వ్యూహాత్మక తప్పిదాలు, పేలవమైన ప్రణాళికకు మార్పు కోసం డిమాండ్స్ వస్తున్నాయి. 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ అనుకున్నట్లుగా జరగకపోతే.. గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ ఇద్దరూ ఉద్వాసనకు గురయ్యే అవకాశం ఉందని అనేక మీడియా నివేదికలు నివేదించాయి. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ టోర్నీని భారత్, శ్రీలంక వేదికగా నిర్వహించనున్నారు.

# ప్రధానితో భారత అంధుల క్రికెట్ జట్టు



టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత అంధుల క్రికెట్ జట్టు గురువారం ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టును ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. ఆటోగ్రాఫ్స్ చేసిన బ్యాట్‌ను ఈ సందర్భంగా భారత్ బృందం ప్రధానికి బహుమతిగా అందజేసింది. జట్టు సభ్యులకు ప్రధాని స్వీట్లు తినిపించడంతో పాటు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. ఆరు దేశాలు పోటీపడిన ప్రపంచకప్‌లో ఫైనల్లో నేపాల్‌ను ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక సారథ్యం వహించింది. సత్యసాయి జిల్లా అమరాపురం మండలం తంభాలట్టికి చెందిన దీపిక.. ప్రపంచకప్ విజయంతో ప్రధానిని కలుసుకుంది. తమ జట్టు సాధించిన ట్రోఫీని ప్రధాని నరేంద్ర మోదీకి చూపించింది. ఈ సందర్భంగా సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఇష్టాగోష్ఠిలో దీపిక, పాడేరు యువ క్రికెటర్ కరుణ కుమారి.. మోదీతో మాట్లాడారు. దీపిక పాటలు బాగా పాడుతుందని తెలిసి ఆమెను మోదీ ఒక పాట పాడాలని కోరారు. దాంతో దీపిక శివుని భక్తి గీతం పాడగా.. ఆమెను మోదీ అభినందించారు. కొన్ని క్రికెట్ బంతులపై జట్టు సభ్యులు మోదీ సంతకాలు తీసుకున్నారు.

# వన్డే సిరీస్‌కు సిద్ధమైన టీమ్‌ఇండియా

**సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్**

**నవంబర్ 30న రాంచీ వేదికగా తొలి వన్డే**

**బరిలో దిగనున్న రోహిత్ శర్మ, కోహ్లీ**

**సచిన్, ద్రవిడ్ రికార్డుపై ఇరువురి కన్ను!**

సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమైంది. ఈ సిరీస్‌లో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా తొలి వన్డే మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్‌లో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలో దిగనున్నారు. ఈ క్రమంలో అభిమానుల అందరి దృష్టి వాళ్లపైనే ఉంది. ఈ స్టార్లిద్దరూ ఈ సిరీస్‌లో ఏ రికార్డులు నెలకొల్పుతారా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రో-కో తొలి మ్యాచ్‌లోనే ఓ అరుదైన ఘనత దక్కించుకోనున్నారు. భారత క్రికెట్‌లో దిగ్గజాలు సచిన్ తెందుల్కర్, రాహుల్ ద్రవిడ్ అనేక మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించారు. ఈ ఇద్దరూ జట్టు తరఫున అనేక భారీ భాగస్వామ్యాలు నెలకొల్పారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వీరిద్దరూ జోడీగా భారత్ తరఫున 391 మ్యాచ్‌లు ఆడారు. వీళ్లిద్దరి తర్వాత రోహిత్- విరాట్ జోడీ అత్యంత సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుతెచ్చుకుంది. సచిన్- ద్రవిడ్ రిటైరైన తర్వాత రో-కో జోడీనే టీమ్‌ఇండియాకు వెన్నుముకలా నిలబడింది. ఈ ఇద్దరూ అనేక మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను గెలిపించారు. అయితే టీమ్‌ఇండియా క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ, కోహ్లీ జోడీ కూడా ఇప్పటిదాకా 391 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. రాంచీ వన్డేలో ఈ ఇద్దరూ క్రీజులో ఉంటే చాలు వీళ్ల మ్యాచ్‌ల సంఖ్య 392 అవుతుంది. దీంతో సచిన్- ద్రవిడ్ రికార్డ్ బ్రేక్ అవుతుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ చరిత్రలో మరే ఇతర జోడీ కూడా



ఇన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. ఇక ప్రస్తుతం యాక్టీవ్‌గా ఉన్న ప్లేయర్లలో విరాట్ - రవీంద్ర జడేజా ఇప్పటివరకు టీమ్‌ఇండియా తరఫున 309 అంతర్జాతీయ మ్యాచుల్లో జోడీగా ఆడారు. తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే రాంచీకి చేరుకున్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గతనెల ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో అదరగొట్టినట్లే, సౌతాఫ్రికాపై కూడా రఫ్ఫాడించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడడంతో ఈ సిరీస్‌లో కే ఎల్ రాహుల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వన్డేకు యంగ్ ప్లేయర్లు తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్ ఎంపికయ్యారు. ఇక రోహిత్ శర్మతో కలిసి యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ఆరంభించే అవకాశాలు ఉన్నాయి. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత్ జట్టు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, ధ్రువ్ జురెల్

# మంధాన తండ్రి కోలుకోగానే పలాశ్‌తో వివాహం

**• పలాశ్ తల్లి అమిత ముచ్చల్ వెల్లడి**

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన- పలాశ్ ముచ్చల్ పెళ్లిపై గందరగోళం నెలకొంది. ఈనెల 23న ఈ పెళ్లి జరగాల్సి ఉండగా, ఆ రోజు స్మృతి తండ్రి శ్రీనివాస్ అనారోగ్యానికి గురవ్వడంతో వాయిదా పడింది. ఆ తర్వాత వరుడు పలాశ్ కూడా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం, అతడు ఇంకో అమ్మాయితో క్లోజ్ ఎఫైర్స్ ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కోవడంతో అభిమానులు కన్‌ఫ్యూజన్‌కు గురయ్యారు. దీంతో వీళ్ల పెళ్లి గురించి ఆందోళన నెలకొంది. తాజాగా దీనిపై పలాశ్ తల్లి అమిత ముచ్చల్ స్పందించారు. స్మృతి- పలాశ్ పెళ్లి వ్యవహారంలో అనేక రూమర్స్ వస్తున్న వేళ వరుడి తల్లి అమిత ఈ సస్పెన్స్‌కు తెరదించారు. అతి త్వరలోనే వాళ్ల పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. స్మృతి తండ్రితో పలాశ్‌కు మంచి అనుబంధం ఉందని అందుకే తాము పెళ్లి వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి వచ్చిన తర్వాత పెళ్లి ఉంటుందని తెలిపారు. పెళ్లి వేడుకలకు కుటుంబ సభ్యులంతా మానసికంగా, శారీరకంగా రెడీగా ఉండాలని పలాశ్ కోరుకుంటున్నట్లు ఆమె వివరించారు. స్మృతి తండ్రి ఆరోగ్యం పట్ల తమ కుమారుడికి ఉన్న శ్రద్ధ గౌరవాన్ని ప్రదర్శిస్తుందని, తాను ఫ్యామిలీకి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నాడో తెలుపుతుందని చెప్పారు.'మంధాన తండ్రి కోలుకోగానే స్మృతి- పలాశ్ వివాహం ఉంటుంది. ఆమెను తన భార్యగా ఇంటికి తీసుకొచ్చేందుకు పలాశ్ అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. మేం కూడా వాళ్లకు స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా ఉన్నాం. ఆ స్పెషల్ డే కోసం వాళ్లిద్దరూ ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అంతా బాగానే ఉంది. త్వరలోనే ఇరుకుటుంబాలు, సన్నిహితుల సమక్షంలో స్మృతి- పలాశ్ పెళ్లి గ్రాండ్‌గా జరుగుతుంది' అని అమిత పేర్కొన్నారు. మహారాష్ట్ర సాంగ్లీలో ఓ ఫామ్‌హౌస్‌లో స్మృతి- పలాశ్ పెళ్లి వేడుకలు, సంగీత్,



హల్దీ, మెహందీ ఈవెంట్లు గతవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు మహిళా క్రికెటర్లు హాజరై సందడి చేశారు. కాబోయే భర్త పలాశ్‌తో స్మృతి డ్యాన్స్ స్టెప్పులు వేసింది. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అవి వైరల్ అయ్యాయి. అయితే తండ్రి అనారోగ్యం పాలవ్వడం, పెళ్లి పోస్ట్‌పోన్ కావడంతో ఆమె ఈ వేడుకలు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా నుంచి తొలగించింది. చాటింగ్ స్క్రీన్‌షాట్లు వైరల్‌ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చాట్ చేస్తున్నట్లు ఆరోపిస్తున్న చాటింగ్ స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో అతడు స్మృతిని చీట్ చేస్తున్నాడంటూ నెటిజన్లు కామెంట్ చేశారు. కానీ దీనిపై ఇరు కుటుంబాలు కూడా స్పందించలేదు.స్మృతి పెళ్లి వాయిదా పడడంతో ఆమె స్నేహితురాలు, క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని బ్రిస్బేన్ హీట్ జట్టు వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితుల్లో స్మృతికి మద్దతుగా ఉండేందుకు ఆమె బిగ్‌బాష్‌లో ఆడడం లేదు.

# భారత్ , శ్రీలంక టీ20 సిరీస్‌కు షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ



నవంబర్ 2న విశ్వవిజేతలుగా నిలిచిన భారత మహిళల క్రికెట్, ఇక వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌పై కన్నేసింది. ఈ క్రమంలోనే భారత్ మహిళల జట్టు మళ్లీ ఎప్పుడు బరిలోకి దిగుతుంది. ఎవరితో ఏ సిరీస్‌లో ఆడనుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెల భారత్ మహిళల జట్టు, శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఉండనుంది. ఈ సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోనే టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. తాజాగా బీసీసీఐ ఈ సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందులో రెండు మ్యాచ్‌లు తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్టణం వేదికగా జరగనుండడం లోకల్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే విషయం. ఇక త్వరలోనే ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టును కూడా బీసీసీఐ ప్రకటించే ఛాన్స్ ఉంది. డిసెంబర్ 21న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. తొలి రెండు మ్యాచ్‌లు డిసెంబర్ 21, 23 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయి. దీని తర్వాత డిసెంబర్ 26, 28, 30 తేదీలలో తిరువనంతపురంలో చివరి మూడు టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్‌తో మరోసారి అభిమానులకు టీమ్‌ఇండియా మహిళా క్రీడాకారుల ఆటను చూసే అవకాశం ఉంది. శ్రీలంకపై భారత్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటిదాకా ఇరుజట్ల మధ్య 26 మ్యాచ్‌లు జరగ్గా అందులో భారత్ 20 విజయాలతో సూపర్ ట్రాక్ రికార్డును కలిగి ఉంది. శ్రీలంక చివరిసారిగా భారత్‌ను 2014లో ఓడించింది. ఇక రీసెంట్‌గా వరల్డ్‌కప్ నెగ్గిన జోష్‌లో ఉన్న టీమ్‌ఇండియా, స్వదేశంలో జరగనున్న ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. కాగా, ఈ సిరీస్ వచ్చే ఏడాది జరగనున్న మహిళల టీ20 వరల్డ్‌కప్‌నకు సన్నద్ధంగా ఉపయోగపడుతుంది. 2026 జూన్ 12న పొట్టి కప్ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌కు ఇంగ్లాండ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఉప్పల్‌లో టీ20 మ్యాచ్‌లకు ఫ్రీ ఎంట్రీ!



ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్, ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో గ్రూప్-సీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తి కాగా.. మరో 10 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌లు చూసేందుకు ప్రేక్షకులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఫ్రీ ఎంట్రీ కల్పించింది. ఈ అవకాశాన్ని క్రికెట్ అభిమానులు ఉపయోగించుకోవాలని హెచ్‌సీఏ పేర్కొంది. ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. నవంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభం కాగా.. ఉప్పల్ స్టేడియం వేదికగా నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ టోర్నీలో దేశవాళీతో పాటు వెటరన్ స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగుతున్నారు. బరోడా తరఫున హార్దిక్ పాండ్యా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అతన్ని చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కుతుంది. ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. నవంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభం కాగా.. ఉప్పల్ స్టేడియం వేదికగా నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ టోర్నీలో దేశవాళీతో పాటు వెటరన్ స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగుతున్నారు. బరోడా తరఫున హార్దిక్ పాండ్యా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అతన్ని చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కుతుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నేనే చరిత్ర.. నాదే ఆ చరిత్ర..

## అఖండ 2 ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ పవర్‌ఫుల్ స్పీచ్



**బాలయ్యతో సినిమా అంటే టెన్త్ పరీక్షలు రాసినట్లేనన్న తమన్**

**బోయపాటి వల్లే నా కెరీర్ మారిందన్న ఆది పినిశెట్టి**

**డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా అఖండ తాండవం విడుదల**



చరిత్రలో చాలామంది ఉంటారు. కానీ, చరిత్రను తిరగరాసి మళ్లీ చరిత్ర సృష్టించే వాడు ఒక్కడే ఉంటాడు. నేనే చరిత్ర.. నాదే ఆ చరిత్ర అని నందమూరి బాలకృష్ణ ఇటీవల మొదలైన 'ఎన్‌బీకే 111' సినిమాలోని డైలాగ్ చెప్పి అభిమానుల్ని ఉర్రూతలూగించారు. 'అఖండ'కు సీక్వెల్‌గా బోయపాటి శ్రీను తెరకెక్కించిన చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సంయుక్త కథానాయిక, ఆది పినిశెట్టి విలన్‌గా కనిపిస్తారు. కైతలాపూర్‌లో శుక్రవారం రాత్రి 'అఖండ 2: తాండవం' ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు బాలకృష్ణ మాట్లాడుతూ ్దేశాన్ని రక్షించేందుకు సైనికులు ఉంటే ధర్మాన్ని కాపాడేందుకు అఘోరాలు, స్వాములు ఉన్నారు. బాలకృష్ణ సినిమా అంటే ఉగాది పచ్చడి లాంటిది. అందులో అన్నీ రకాల రుచులు ఉంటాయి. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇటీవల ఉత్తరప్రదేశ్ వెళ్లాం. సీఎం యోగి ఆదిత్యనాథ్ ట్రైలర్ చూశారు. అది నచ్చడంతో వేరే ప్రచార కంటెంట్ కూడా వీక్షించారు. 'సనాతన ధర్మం గురించి బాగా చెప్పారు' అని మమ్మల్ని అభినందించారు. లాక్‌డౌన్ తర్వాత విడుదలైన తొలి సినిమా 'అఖండ' పెద్ద విజయం సాధించింది. దానికి సీక్వెల్‌గా వస్తున్న ్అఖండ 2' మరో స్థాయిలో ఉంటుంది. నేను, బోయపాటి శ్రీను సినిమా చేయాలనుకుంటే దానిపై ఓ మూడు నిమిషాలు మాట్లాడుకుంటామంతే! ఆ మాటల తర్వాత రంగంలోకి దిగిపోతాం. నటన అంటే మరో ఆత్మలోకి ప్రవేశించడం. నేను పాదరసం లాంటి వాడిని. ఏ ఛాలెంజ్‌కైనా నేను రెడీ! ఒకే పనితో నేను సంతృప్తి చెందను. అందుకే నటుడిగానే కాకుండా, ఎమ్మెల్యేగా, బసవతారకం హాస్పిటల్ ఛైర్మన్‌గా ముందుకెళ్తున్నా' అని అన్నారు

# భారీ అంచనాల మధ్య 5న వస్తోన్న దురంధర్




బాహుబలి, పుష్ప2 లాంటి భారీ సినిమాల దెబ్బకి బాలీవుడ్ కూడా పూర్తిగా మారిపోయింది. ఇప్పటి దాకా లవ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్స్ తో ఆకట్టుకున్న రణవీర్ సింగ్ కూడా ఇప్పుడు భారీ యాక్షన్ వైపు టర్న్ తీసుకుని,'ధురంధర్'అనే మాస్ యాక్షన్ థ్రిల్లర్ తో వస్తున్నాడు. రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ కాంబినేషన్ లో డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వస్తోంది దురంధర్. ట్రూ ఇన్సిడెంట్స్ ఆధారంగా రూపొందించబడిన ఈ సినిమాను 'ఉరి' దర్శకుడు ఆదిత్య ధర్ 250 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కించాడు. ఇప్పటి కే రిలీజ్ అయిన ట్రయిలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది. బి-టౌన్‌లో ఇప్పుడు పెద్ద చర్చ నడుస్తోంది. ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ బయోపిక్ అని రూమర్స్ రావడంతో దర్శకుడు క్లారిటీ ఇస్తూ 'మోహిత్ శర్మ త్యాగం గొప్పది కానీ దానికి దురంధర్‌కి సంబంధం లేదు. టైమ్ వచ్చాక ఆయన బయోపిక్‌ను గొప్పగా చేస్తాం అని అన్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా 3 గంటల 32 నిమిషాల రన్‌టైమ్ తో వస్తోంది. దాంతో దురంధర్ కూడా ఇండియా లాంగెస్ట్ రన్‌టైమ్ మూవీస్ లిస్ట్‌లోకి ఎంటర్ అవుతుంది. పాన్ ఇండియా వేవ్‌లో భాగంగా ఆర్ఆర్ఆర్, పుష్ప 2, కల్కి, బాహుబలి ఎపిక్ లాంటి సినిమాలు లాంగ్ రన్‌టైమ్ తోనే రిలీజ్ అయ్యాయి. పాన్ వరల్డ్ హైప్ తో వచ్చి ఘన విజయం సాధించాయి కూడా. ఈ నేపథ్యంలో బాలీవుడ్ కూడా ఆ రూట్లో అడుగు వేస్తోందా అనే చర్చ బలంగా వినిపిస్తుంది.

# "ప్రేమిస్తున్నా" చిత్రం

## ఇప్పుడు ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్..!




వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా.సాత్విక్ వర్మ,ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు. ప్రేమిస్తున్నా సినిమా నవంబర్ 7న థియేటర్స్ లో విడుదలై మంచి మౌత్ టాక్ ను సొంతం చేసుకుంది.ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్వచ్ఛమైన ప్రేమకథతో రాబోతున్న ఈ సినిమాలో సాత్విక్ వర్మ,ప్రీతి నేహా పోటీపడి నటించారు. దర్శకుడు భాను ప్రేమిస్తున్నా సినిమాను న్యూ ఏజెడ్ లవ్ స్టోరీగా ఆడియన్స్ కు చూపించారు.

"అన్ కండీషనల్ లవ్ తో తెరకెక్కిన సినిమా ప్రేమిస్తున్నా. ఇప్పటివరకు తెలుగులో అంత అన్ కండీషనల్ లవ్ తో ఏ సినిమా రాలేదు. అద్భుతమైన పాటలు, పర్ఫార్మెన్స్ తో ఈ చిత్రం నవంబర్ 7న థియేటర్స్ లో విడుదల అయ్యింది. చాలా కాలం తరువాత వచ్చిన బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఈ సినిమాథియేటర్స్ లో మిస్ అయిన ఆడియన్స్ ఈ సినిమాను ఆహా ఓటిటి లో చూడవచ్చు.

ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి పేరు సంపాదించుకుంది. భాస్కర్ శ్యామల ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ అందించారు,అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు సంభాషణలు రాయడం జరిగింది,ఈ సినిమాకు నిర్వహణ మర్రి రవికుమార్, ఎడిటర్ శిరీష్ ప్రసాద్.

# చీరలో శ్రీలీల గుబులు పుట్టించే ట్రీట్



తనదైన ప్రతిభతో ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రీలీల పోటీలో ఎందరు ఉన్నా తన రేంజ్ వేరే లెవల్ అని ప్రతిసారీ నిరూపిస్తోంది. ఈ బ్యూటీ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. అన్ని పరిశ్రమల్లోని టాప్ హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. ఓవైపు కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా శ్రీలీల వరుస ఫోటోషూట్లతో అన్ లిమిటెడ్ ట్రీట్ ఇస్తోంది. 24 ఏళ్ల ఈ బ్యూటీ ఇప్పుడు చీరలో తన అందచందాలను ఎలివేట్ చేసిన తీరుకు కుర్రకారు సాహో అనేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో గుబులు పెంచుతోంది. డార్క్ గ్రీన్ కలర్ శారీలో బీచ్ పరిసరాలలో ప్రత్యేకంగా ఈ ఫోటోషూట్ ని ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. సముద్రపు అంచున నల్లని మట్టి దిబ్బలపై సాహసోపేతంగా శ్రీలీల ఈ ఫోటోషూట్ లో పాల్గొంది. ఈ యూనిక్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో ఆరంగేట్రమే కార్తీక్ ఆర్యన్ సరసన శ్రీలీల అవకాశం అందుకుంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ మ్యూజికల్ డ్రామాకు %-%తు మేరీ జిందగీ హై%-% అనే అధికారిక టైటిల్‌ను ఫిక్స్ చేసారు. ఆషిఖి తరహాలో అద్భుతమైన మ్యూజికల్ డ్రామా నేపథ్యంలో ప్రేమకథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తుండడం ఆసక్తికరం. మే 2026లో ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. 2025 చివరి నాటికి టాకీ పూర్తవుతుంది. పోస్ట్-ప్రొడక్షన్ పాటల చిత్రీకరణ 2026 ప్రారంభంలో జరుగుతుంది. మే 2026 లో సినిమాని విడుదల చేస్తారు. మరోవైపు శ్రీలీల టాలీవుడ్ లోను పలు క్రేజీ ప్రాజెక్టులకు కమిట్ అయింది. మాస్ జాతర ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. పరాశక్తి, ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి భారీ చిత్రాలలోను ఈ బ్యూటీ నటించనుంది. కెరీర్ లో మొదటిసారి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన %-%ఉస్తాద్ భగత్‌సింగ్%-%లో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ క్రేజీ సినిమాలో తన పాత్ర చిత్రణ కోసం శ్రీలీల ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోంది. హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో పవన్ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా నటించనున్నారు.

# మీ అభిమానాలే నన్నునిలబెట్టాయి: నవీన్



టాలీవుడ్‌లో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నవీన్ పోలిశెట్టి మళ్లీ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో కెరీర్‌కు బ్రేక్ రాగా, ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఇటీవల అనుష్కతో చేసిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కూడా మంచి విజయం సాధించడంతో ఆయన స్టార్ ఇమేజ్ మరింత పెరిగింది. ఇప్పుడీ క్రమంలో తన నాలుగో సినిమాగా 'అనగనగా ఒక రాజు'ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన కొద్ది రోజులకే జరిగిన ప్రమాదం నవీన్ కెరీర్‌కు పెద్ద బ్రేక్ ఇచ్చింది. చేతికి, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో దాదాపు ఏడాది పాటు షూటింగ్‌కు దూరమయ్యాడు. దీర్ఘ విరామం తరువాత ఈ సినిమాను పూర్తిచేసిన నవీన్ ఇప్పుడు సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ 'అనగనగా ఒక రాజు' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేశారు. నాది సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది మీ అందరి సపోర్ట్ వల్లే. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి సినిమాలను మీరు ఎంత ప్రేమించారో తెలుసు. ఈ సినిమాను కూడా అదే ప్రేమతో ఆదరిస్తారని నమ్మకం ఉందన్నాడు. ఈ సినిమాలో పాట పాడాను, డ్యాన్స్ చేశాను? ఈ సారి పండగకి మీ ముందుకు రానున్నాను' అని అన్నారు. నవీన్ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రమాదాన్ని జయించి, ప్రేక్షకుల ముందుకు వస్తున్న నవీన్ ప్రయాణం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana